60th Year of Publication వజ్రోత్సవ సంవత్సరం

# జమీన్‌రైతు

స్థాపకులు: నెల్లూరు వెంకట రామానాయుడుగారు * సంపాదకుడు: నెల్లూరు డోలేంద్ర ప్రసాద్ * మేనేజింగ్ ఎడిటర్: నెల్లూరు శ్రీరామమూర్తి

ESTD. 1930
Regd. No. H. NL. 18
సంపుటి: 60 సంచిక: 39
29-9-1989
నెల్లూరు
శుక్రవారం
12 పేజీలు రూ 1.50

# ప్రభుత్వ రద్దు భయంతో ప్రధాని పదవిపై మమకారంకూడా వదిలేస్తున్నాడు ఎన్‌టిఆర్!

పార్లమెంట్ ఎన్నికలతోపాటు రాష్ట్ర శాసనసభకూ పోలింగు జరిపించాలని కోరుతూ ఎన్. టి. రామారావు ఎన్నికల కమీషనరుకు లేఖ వ్రాశారు. 26 తేది ఈ జాబును ఢిల్లీకి పంపారు ముఖ్యమంత్రిగా, ప్రభుత్వ ప్రతినిధిగా శాసనసభకు ఎన్నికలు కోరితే, తిరస్కరించే అధికారం ఎన్నికల కమీషనరుకు లేదని తెలుగుదేశంవర్గాలు విశ్వసిస్తున్నాయి. రెండు సభలకూ ఒకేసారి ఎన్నికలు జరిపించాలని వీరు గట్టిగా పట్టుపడుతున్నారు. ఈ నిర్ణయం వల్ల ప్రచారం విషయంలో వ్యక్తిగతంగా ఎన్. టి. రామారావుకు పలు ఇబ్బందులెదురైనా; రాజకీయంగా పార్టీలో టిక్కెట్లు రానివారు వెన్నుపోట్లుపొడిచే ప్రమాదంవున్నా ఎన్నికలు ఒకేసారి జరిపించడమే తమకు మేలని తెలుగుదేశం అగ్రనాయకులు భావిస్తున్నారు.

ముందుగా పార్లమెంట్ ఎన్నికలుజరిగి, రాజీవ్ గాంధీ తిరిగి ప్రధాని అయితే, తక్షణం రాష్ట్ర ప్రభుత్వాన్ని రద్దుచేస్తారన్న భయమే ఈ నిర్ణయానికి కారణం. జాతీయ రాజకీయాలపై ఎన్టీఆర్‌కు ఎంతటి మక్కువ వున్నప్పటికీ, ప్రతిపక్షాల విజయావకాశాలపై ఆయనకు నమ్మకం సన్నగిల్లుతున్నది. కిదెం ది, మే రెం దా లన్న సామెతతో రాజీవ్‌గాంధీ తిరిగి ప్రధాని అవుతారన్న ధోరణిలోనే ఆయన రాజకీయ ఎత్తుగడలు వేస్తున్నారు. కేంద్రంలో మళ్ళీ కాంగ్రెస్ అధికారం హస్తగతం చేసుకుని, రాష్ట్ర ప్రభుత్వాన్ని రద్దుచేస్తే తెలుగుదేశం పార్టీకి పుట్టగతులు లేకుండాపోతాయనివారిభయం. ప్రభుత్వం చేతిలో పెట్టుకొని ఎన్నికల ప్రచారం చేసే దానికి, ప్రభుత్వంలో లేకుండా రాష్ట్రంలో తిరిగే దానికి చాలా తేడావుంటుంది. పైపెచ్చు, ఆరేడునెలలు ఎన్నికలు వాయిదావేస్తే పార్టీపై తనపట్టు, ప్రజలలో పలుకుబడి క్షీణించే ప్రమాదం వుందని ఆయన సందేహిస్తున్నారు.

ఈ ఆలోచనే. ఒకేసారి ఎన్నికలు జరిపించాలన్న నిర్ణయానికి దారితీసింది. రాష్ట్రప్రభుత్వాన్ని కాపాడుకోవడానికి ఎన్టీఆర్ ప్రధానిపదవిపైగల ఆకాంక్షను కూడా అణగద్రొక్కుకుంటున్నారు. అసెంబ్లీ ఎన్నికలు జరిగేటప్పుడు ఆయన

**మహా రాజకీయ పరిశీలకుడు**

ఉత్తరాదిలో పర్యటనచేయడం అసాధ్యం. జాతీయ రాజకీయాలలో ఆయనపాత్ర, ప్రమేయం తగ్గిపోతాయి చైతన్య రథమెక్కి తిరగనిదే ఇక్కడ ఓట్లురాలవు; ఆ రథమెక్కితే రాష్ట్ర పొలిమేరలు దాటి పోయే వ్యవధి దొరకదు.

ఇక కొందరు ప్రముఖ కాంగ్రెస్ నాయకులు అసెంబ్లీ ఎన్నికలు వాయిదా వేయించడానికి సర్వప్రయత్నాలూ చేస్తున్నారు. ఎన్నికలకు ముందుగానే రాష్ట్ర ప్రభుత్వాన్ని డిస్మిస్‌చేయాలన్న వారికోరికను అధిష్టానవర్గం సమ్మతించలేదు. డిస్మిస్ చేయడానికి తగిన న్యాయపరమైన ఆధారాలున్నప్పటికీ, దానివల్ల రాజకీయంగా ప్రతికూలపరిస్థితులేర్పడుతాయని కాంగ్రెస్ అగ్రనాయకులు భయపడుతున్నారు. ఎన్నికల సమయంలో ప్రతిపక్షాలకు ఆగంచేసే అవకాశం ఎందుకివ్వాలన్నది ఒకవర్గంవాదం. ఆ ప్రతిపాదన బెడిసికొట్టడంతో, కనీసం అసెంబ్లీ ఎన్నికలనైనా వాయిదావేయించాలని కాంగ్రెస్ వాదులు ప్రయత్నిస్తున్నారు.

అసెంబ్లీ ఎన్నికలు జరిపించాలని తెలుగుదేశం, వాయిదావేయాలని కాంగ్రెస్ పట్టుబడుతుండడంతో, అదొక రాజకీయ వివాదంగా తయారయ్యే ప్రమాదం కన్పిస్తున్నది. ఇప్పటికే స్పీకర్‌కు, సుప్రీం కోర్టుకుమధ్య ఒక అవాంఛనీయ ఘర్షణ ఏర్పడివుంది. దీన్ని సామరస్యంగా పరిష్కరించడం బదులు సుప్రీంకోర్టుపై సవాల్ చేసేందుకు శాసనసభ సమావేశం ఏర్పాటు చేయాలని ప్రయత్నాలు జరుగుతున్నాయి. ఆ వివాదం ఎక్కడికి దారితీస్తుందో ఎవరికీ అంతుబట్టడంలేదు.

* * *

నక్సలైట్ల గొడవ, ఇతర ప్రభుత్వ కార్యక్రమాల ఒత్తిడివల్ల విశ్వామిత్ర చిత్ర నిర్మాణం మందగించింది హైకోర్టు తీర్పు భయంతో ఆగమేఘాలమీద జరిపిస్తుండిన షూటింగును, తీర్పు అనుకూలంగా రాగానే వేగం తగ్గించారు. అయితే మళ్ళీ కేసు సుప్రీంకోర్టు ఎదుటకు విచారణకు రానుండడంతో 3, 4 రోజులుగా ముఖ్యమంత్రి మళ్ళీ ఆ పనిలో నిమగ్నమై పోయారు. ఉదయం 9 గంటలకు వాహినికి వెళ్తే, రాత్రి 11 గంటలకు కాని తిరిగి రావడంలేదు. విజయదశమికి విడుదలచేయాలన్న ప్రయత్నం ఇప్పుడు అసాధ్యమని తేలిపోయింది. ఎన్నికలు జనవరిలో కాని జరగవని తెలియడంతో నవంబరు నెలాఖరులోగా మంచి ముహూర్తం చూసి విడుదలచేయాలని భావిస్తున్నారు. ★


## తారీఖులు, దుస్తుల్లేనిబొమ్మలు, ఇది కాదోయ్ క్యాలెండర్ రూపం!




క్యాలెండర్ అంటే రంగులబొమ్మలు, తేదీలు కానేకాదు–
దినచర్యలో మంచిచెడులుబోధించే స్నేహితుడిగావుండాలి;

బ్రహ్మర్షులనదగిన సిద్ధాంతుల పర్యవేక్షణలో వ్రాయించిన పంచాంగం
కంప్యూటర్ల సహకారంతో తప్పులన్నవే జరగని ఖచ్చితం
అధునిక యంత్రాలపై అచ్చువేయడంద్వారా వచ్చిన అలంకారం
ఇతరులెవరూ ఇవ్వలేని చవకధరలకే ఇచ్చే సదుపాయం.

### ఇంత అందమైన, సమగ్రమైన పంచాంగం క్యాలెండర్ ఆంధ్రలో మీరెక్కడా పొందలేరు

వ్యాపారసంస్థలు, పరిశ్రమలు, అంగళ్ళవారికి, సంస్థపేరు ముద్రించి సరఫరాచేస్తాం; జమునే ఎక్కువైన ఆర్డర్ చేస్తే ప్రత్యేకరిబేటు వుంటుంది. వ్యవధి తక్కువగావుంది– త్వరపడి ఆర్డర్ ఇవ్వండి!

## వాణీ ప్రింటింగ్ వర్క్స్

మున్సిపలిటీవారివీధి - నెల్లూరు - 524 001
ఫోన్లు: ప్రెస్: 5550; ఫ్యాక్టరీ: 7211, 3565; ఇల్లు: 5815.

కంప్యూటర్ల సహకారంతో క్యాలెండర్లు తయారుచేసే ఏకైక సంస్థ

# మునిసిపల్ పరిధి మారినా ఫోన్ల రెంటు రేటు మారదా?

నెల్లూరు పట్టణ విస్తరించి పోతున్నది. కాని టెలిఫోన్ల శాఖ మాత్రం ఆ పాత ... కిలోమీటర్ల పరిధి ప్రమాణంగానే, ... మించిన దూరానికి ప్రతి కిలో ... వందరూపాయల వంతున రెంట్ ... వసూలు చేస్తూ పోతున్నది. ఐదు కిలో మీటర్ల పరిధిలోపుంటే టెలిఫోన్లకు రెండు నెలలకు రూ 180 లు రెంటు. అదే దర్గా మిట్టలో వేదాయపాళెం సెంటరు ప్రాంతంలో ఉండేవారికి రూ 260 లు; ఆ సెంటరు ... పట్టణ ఇంకా దక్షిణంగా విస్తరించింది. ... నగర్, ... కాంప్లెక్స్ వగైరా ... గ్రామీణ ప్రాంతాలన్నమాట — అదే ... సమీప ... గ్రామీణ ... ప్రతి రెండు మాసాలకు అధిక రెంటు చెల్లించు కోవలసి వస్తున్నది ఇది అన్యాయం.

విజయవాడ, ... పట్టణం వంటి ... క్రమంగా మునిసిపల్ హద్దులు విస్తరిస్తున్న పట్టణాలలో సంవత్సరానికో, ఆరు మాసాలకో ఒకసారి మునిసిపల్ హద్దులను పరిశీలించి టెలిఫోన్ రేట్లను తదనుగుణంగా సరిచేయడం జరుగుతున్నదని చెపుతున్నారు. అంటే మునిసిపల్ లిమిట్స్ పెరిగితే, ఆ పరిధిలోవున్న టెలిఫోన్లకు అదనపు రెంటు వసూలు చేయరన్న మాట! కాని నెల్లూరులో మాత్రం మునిసిపల్ లిమిట్సు పెరిగిపోయి చాల సంవత్సరాలైందిగాని, టెలిఫోన్ అదనపు రెంట్ల భారంమాత్రం తప్పడంలేదు. టెలిఫోన్ శాఖ ఇతర పట్టణాలలోవలె పెరిగిన మునిసిపల్ లిమిట్స్‌ను పరిగణనకు తీసుకోవడం లేదన్నమాట. వినియోగదార్లు ఈ సమస్యను టెలిఫోన్ శాఖ దృష్టికి తేలేదు; టెలిఫోన్ వినియోగదార్ల సంఘమని ఏదో ఒకటుంది — దానికి ఇటువంటి సమస్య ఒకటి వున్నట్లు తెలిసినట్లులేదు. దురదబుట్టినవారే గీరుకోవాలన్నట్లు ... నగర్ సమీపంలోవుంటున్న ఇంజనీరు

— తరువాత 8వ పేజీలో

### సింహపురి సమస్యలు



8 తేది నెల్లూరు వి. సి. ఆస్పత్రిలో గాస్ట్రోఎంట్రాలజీ విభాగాన్ని ప్రారంభిస్తున్న కలెక్టరు కె. రాజు, వారికి ఇటు ఆటు హాస్పిటల్ సూపరింటెండెంట్ డాక్టర్ మిస్‌బేర్, డాక్టర్ దేవరాజ్‌పూల

# నెల్లూరు సంగతులు

### ఎలక్ట్రిసిటి ఆఫీసుపై ఓ. పి. డి. ఆర్. ఫిర్యాదు

నెల్లూరు ఎలక్ట్రిసిటి రెవిన్యూ కార్యాలయ సిబ్బంది, విద్యుత్ వినియోగదారులం ... దురుసుగా, దౌర్జన్యపూరితంగా ... వ్యవహరిస్తున్నారని ప్రజాస్వామ్యహక్కుల పరిరక్షణ సంస్థ ఫిర్యాదు చేస్తున్నది. ఈ ... శ్రీ కె. సుబ్బరామయ్య అనే వినియోగదారుడిని ఒక ఉద్యోగి ఆఫీసలో ఎదురే కొట్టాడట.

ఈ సంఘటన ఎస్. ఇ. గారి దృష్టికి పోలేదా?

### జర్నలిస్టులకు సన్మానం

నెల్లూరు లయన్స్ క్లబ్ జర్నలిస్టుల దే సందర్భంలో "ఇండియన్ ఎక్స్‌ప్రెస్" విలేఖరి శ్రీ డి. మధుసూదనరావును లయన్ లేడీస్ అక్సిలరీ వారు 'ఆంధ్రజ్యోతి' విలేఖరి శ్రీ టి. వి. రమణయ్యను ఘనంగా సన్మానించారు. డి. పి. ఆర్. ఓ. శ్రీ ఎం. రామమూర్తి జర్నలిజాన్ని గూర్చి, సన్మాన గ్రహీత లైన జర్నలిస్టులను గూర్చి మాట్లాడారు.

మధుసూదనరావు చేయితిరిగిన పత్రికా రచయిత; రాతతో స్పష్టత అతని విశిష్టత. రమణయ్యగారిని పరిచయం చేయవలసిన అవసరంలేదు — 'జగమెరిగిన బ్రాహ్మడు'!


— తరువాత 8వ పేజీలో


## Wanted Office Accommodation

For office purpose accommodation required about 2000 Sq. Ft. in a Centrally located area at Nellore with garage facility for parking two vehicles. Owners may contact our Senior Regional Manager at Regional Office, FACT Ltd,
16/609-B, Shankara Agraharam, Nellore-524 001
Phone No. 66'8

## Available in all Colours

వోల్టాస్ రిఫ్రిజిరేటర్
అన్నింటికన్నా మేలైనదే కావాలనుకుంటే.



మరే యితర రిఫ్రిజిరేటర్‌తోనూ పోల్చలేని లాభాలు.

EDDY & REDDY
ట్రంకు రోడ్డు - నెల్లూరు
ఫోన్ : 3666


## ఆత్రేయం

అవును!
మనసున్న మనిషికే
తనువు కరిగిపోవటం
విన్నాక —
మనసు నిజంగానే పోయింది!
మనిషికాదు పోయింది
మనసే —
మనసే మందిరంగా మలచిన
మనిషి —
మనసు గతి! మన — సుగతి
మనసారా విప్పిచెప్పిన మహాయుషి!
మనసు మనకిచ్చి
జీవం తానుపుచ్చుకున్న మనిషి!
పూలతేరులో షికారుకుపోతే
మనసు జాడా పోయిందా?
ఎవరికోసం
ప్రేమమందిరాలు నిర్మించాలో!
తానుపుట్టి
ఈ లోకం నవ్వించుకున్నాడో!
శిలలపై శిల్పాలు
ఎవరికోసం మలిచాడో!
రాళ్ళల్లో జనుల్లో
ఎవరిపేర్లు వ్రాసుకున్నాడో!
ఏమనుకోవాలో — విన్నే మనుకోవాలో
ఆటూ పలవరించాడో!
నేను మారానంటే నమ్మరే అని
అంగలార్చాడో!

— తరువాత 11వ పేజీలో

## పాఠకులకు సౌభాగ్య ప్రపంచ కవితల సంపుటి రంగు రంగుల పర్ణకుటి!

ఈ గ్రంథం ప్రపంచకవితల సంపుటి. దీన్ని సౌభాగ్య 70 పేజీలలో అనేక శీర్షికలతో వచనకవితలుగా రూపొందించారు. ప్రపంచమహాకవుల భావాలను తెలుసుకొనదలచిన వారికీ గ్రంథం ఉపకరిస్తుంది.

"అక్షరాల్ని రేకెత్తించడానికి తప్ప
అక్షరాలెందుకు?
భావాల్ని శోధించడానికి తప్ప
పదాలెందుకు?
వాక్యాలు శోకాల్ని బంధించాలి
పదచిత్రాలు హృదయాల్ని కదిలించాలి
అలంకారాలు ఆశయాల్ని అలరించాలి
ఇచ్చి పుచ్చుకొనే భావవల్ల
ఇరుకు సందుల్లోనూ ఇంద్రధనుస్సులు
వికసించాలి"

అని 'అక్షరాలు' శీర్షికతో ఆరంభమై

"అక్షరాల పరస్పర ఆలింగనంలో
అమృతం పుడుతుంది.
రాసేవాడికి తెలియని రహస్యం
చదివేవాడికి తెలుస్తుంది"

అని పూర్తిచేశారు. ఇందలి భావాలు ఆలోచనామృతాలు. ఇందలి భాష స్వేచ్ఛతో కూడినట్టిది.

"అక్షల్ని ఎంత లోతుకు పాతితే
అంత వికృతంగా మొలకెత్తుతుంది"
అనడం సత్యం.

"రేపటి విజేతలు

'అసహనం ఆవహించిన, ఉద్రేకం పూపేస్తున్న
యువరక్తాన్ని కోపగించుకోకండి,
ముఖస్తోత్రాలకూ, ముందువెనక
ఆలోచనంటూ


— తరువాత 11వ పేజీలో


ప్రపంచ కవిత
సింహావలోకనం
(వచన కవితలు)
— రచయిత —
'సౌభాగ్య'
- కాపీలకు -
శ్రీ సౌభాగ్య
C/O పి. సౌభాగ్య
సిస్టమ్స్ ఆడిట్ డిపార్ట్‌మెంట్
హెచ్. ఎ. ఎల్., బాలనగర్,
హైదరాబాదు-500042
వెల: రూ 10.00

మ్యారేజి సీజన్ సందర్భంగా లేటెస్ట్ డిజైన్లలో
సూటింగులు, షర్టింగులు, నఫారీస్, సూట్స్ వచ్చివున్నవి

విమల్ సిల్క్ హౌస్
కాపువీధి * నెల్లూరు-1
డీలర్స్: రేమాండ్స్ · విమల్ · డిగ్‌జాం · గ్వాలియర్

ECtv ECtv ECtv ECtv ECtv ECtv
ఈసీ కలర్ టీవి ఉట్టకు ప్రత్యేకత చిరకాలం మన్నుతుంది గనుక



అధీకృత సేల్స్ & సర్వీస్ డీలర్
గాయత్రి ఎలక్ట్రానిక్స్
(FULLY EQUIPPED SERVICE CENTRE),
16/1089, ట్రంక్‌రోడ్, ఫోన్: 6273
(ఇండియన్ బ్యాంక్ ఎదురుగా) నెల్లూరు
NANDA ADS

ప్రభుత్వఉద్యోగులకు సులభవాయిదా పద్ధతిలో లభించును



# శ్రీ రాజరాజేశ్వరి అమ్మవారి దేవస్థానం

దర్గామిట్ట : : నెల్లూరు-4 ఫోన్ : 2016

# నవరాత్రి బ్రహ్మోత్సవ ఆహ్వానము

## 30-9-1989 నుండి 10-10-1989 తేది వరకు

శ్లో॥ అంబా శాశ్వత ఆగమాది వినుతా ఆర్యా మహాదేవతా। యా బ్రహ్మాది పిపీలికాంత జననీ యావై జగన్మోహినీ।
యా పంచ ప్రణవాది రేఫజననీ యాచిత్కళామాలినీ। సాపాయాత్ పరదేవతా భగవతీ శ్రీ రాజరాజేశ్వరీ॥

ఆర్యా! స్వస్తి! సింహపురి దర్గామిట్టలో వేంచేసియుండు శ్రీ రాజరాజేశ్వరి అమ్మవారి దేవస్థానమునందు నవరాత్రి బ్రహ్మోత్సవములు శ్రీ శుక్లనామ సం॥ ఆశ్వయుజ శుద్ధ ప్రతిపత్ 30-9-89 తేది శనివారము మొదలు 10-10-89 తేది మంగళవారము వరకు జరుగును. ప్రతిదినము ఉదయం 8 గం॥ నుండి 12 గం॥ వరకు విశేష నవావరణ అష్టోత్తర సహస్రనామార్చన పూజలు జరుగును. కావున భక్తులు, ఉభయకర్తలెల్లరు పాల్గొని కార్యక్రమములు జయప్రదముచేసి శ్రీ రాజరాజేశ్వరిదేవి కరుణాకటాక్షములకు పాత్రులగుదురని ప్రార్థించుచున్నాము.

### - ఉత్సవ కార్యక్రమములు -

| తేది | వారము | తిథి | అలంకారము | ఉభయకర్తలు |
|---|---|---|---|---|
| 30.9.89 | శనివారం | పాడ్యమి | ఉ॥ 10.30 మొదలు 12 గంటలలోగా కలశస్థాపన, బంటి అలంకారము | శ్రీ ఆర్. వెంకటేశ్వరరావుగారు, పోస్టల్ కాలనీ, నెల్లూరు-4 |
| 1.10.89 | ఆదివారం | విదియ | భవానీ అలంకారము | శ్రీ మాగుంట సుబ్బరామిరెడ్డి, సుధాకరరెడ్డి, శ్రీనివాసులురెడ్డి |
| 2.10.89 | సోమ | తదియ | గాయత్రి అలంకారము | శ్రీ అనపల్లి అశోక్‌కుమార్ రెడ్డిగారు, కోవూరు |
| 3.10.89 | మంగళ | చతుర్థి | అన్నపూర్ణ అలంకారము | శ్రీమతి దేవిరెడ్డి శైలజమ్మగారు, మద్రాసు |
| 4.10.89 | బుధ | చతుర్థి | ,, | శ్రీ సన్నపురెడ్డి పెంచలరెడ్డి, పోస్టల్ కాలని, నెల్లూరు-4 |
| 5.10.89 | గురు | పంచమి | గజలక్ష్మి అలంకారము | శ్రీ పి. ఓబులరెడ్డిగారు, మేనేజింగ్ డైరెక్టరు, ఇండో నేషనల్ లిమిటెడ్, నిప్పో, నెల్లూరు |
| 6.10.89 | శుక్ర | షష్ఠి | కాళికాదేవి అలంకారము | శ్రీ రెన్నారెడ్డి సతీష్‌కుమార్ రెడ్డిగారు, ఇండికేర్ మెడికల్స్, నెల్లూరు |
| 7.10.89 | శని | సప్తమి | సరస్వతి అలంకారము | శ్రీ మధుసూదనరెడ్డిగారు వారి శ్రీమతి రజని అమెరికా వాస్తవ్యులు C/O. వెంకన్న |
| 8.10.89 | ఆది | అష్టమి | దుర్గా అలంకారము | శ్రీ ఎన్. గోపాలరెడ్డిగారు, రామమూర్తి నగరు, నెల్లూరు |
| 9.10.89 | సోమ | నవమి | మహిషాసుర మర్దనీ, సువాసినీపూజ, పూర్ణాహుతి | శ్రీమతి ఆనం అమ్మణమ్మగారు ప్రో॥ సుందర్ డీలక్స్, నెల్లూరు |
| 10.10.89 | మంగళ | దశమి | శ్రీ రాజరాజేశ్వరి అలంకారము, శమీపూజ, పారువేట గ్రామోత్సవము | శ్రీ ఆక్కా కోదండరామిరెడ్డిగారు, పద్మాలయ, నెల్లూరు |

### - ప్రత్యేక కార్యక్రమములు -

| తేది వారము | సమయం | కార్యక్రమము | ఆర్థికసహాయము చేసినవారు |
|---|---|---|---|
| 30.9.89 | రాత్రి 7 గం॥ నుండి | హరికథాసామ్రాట్ శ్రీమతి యం. లలితకుమారి భీమవరంవారిచే హరికథ | శ్రీ ఆర్. వెంకటేశ్వరరావుగారు బి.ఎ., పోస్టల్ కాలనీ, నెల్లూరు |
| 1.10.89 ఆదివారం | రాత్రి 7 గం॥ నుండి | విశ్వవిఖ్యాత నృత్యకళాకారిణి శంకరాభరణ సినీనటి మంజుభార్గవి బెంగుళూరు గారిచే కూచిపూడి నృత్యం | శ్రీ మాగుంట సుబ్బరామిరెడ్డిగారు, సుధాకరరెడ్డిగారు శ్రీనివాసులురెడ్డిగారు, నెల్లూరు |
| 2.10.89 సోమవారం | రాత్రి 7 గం॥ నుండి | భరతనాట్య విశారద శ్రీమతి వేణి లక్ష్మణ్ మద్రాసువారి బృందంచే దమయంతీ స్వయంవరం నృత్యనాటిక ప్రదర్శన | శ్రీ అనపల్లి అశోక్‌కుమార్ రెడ్డిగారు, కోవూరు |
| 3.10.89 మంగళవారం | రాత్రి 7 గం॥ నుండి | అంతర్జాతీయ ఖ్యాతిగాంచిన వేణుగాన విద్వాంసులు వలంకుంజమణి (సిక్కిల్ సిస్టర్స్) మద్రాసు వారిచే వేణుగాన యుగళం | దేవస్థానము |
| 4.10.89 | రాత్రి 7 గం॥ నుండి | హాస్యరస బుర్రకథ విద్వాంసులు నెల్లాల బ్రదర్స్ (ముమ్మిడివరం)వారిచే బుర్రకథ | శ్రీ సన్నపురెడ్డి పెంచలరెడ్డిగారు, నెల్లూరు |
| 5.10.89 గురువారం | రాత్రి 7 గం॥ నుండి | శ్రీ కె. వీరమణి & పార్టీ మద్రాసు వారిచే భక్తిరస మంజరి | శ్రీ పి. ఓబులరెడ్డిగారు, మేనేజింగ్ డైరెక్టరు, ఇండోనేషనల్ లిమిటెడ్ (నిప్పో) నెల్లూరు |
| 6.10.89 శుక్రవారం | రాత్రి 7 గం॥ నుండి 8 గంటల వరకు | కళాభిజ్ఞ శ్రీ కె. కళాధర్ నెల్లూరు వారిచే మూకాభినయం (మైమ్) ప్రదర్శన మరియు | |
| | రాత్రి 9 గం॥ నుండి | విజయదుర్గా నాట్యమండలి విజయవాడ వారిచే మాయాబజార్ అను పౌరాణిక నాటకం | శ్రీ రెన్నారెడ్డి సతీష్‌కుమార్ రెడ్డిగారు ఇండికేర్ మెడికల్స్ అండ్ డిస్పోజబుల్స్, నెల్లూరు. |
| 7.10.89 శనివారం | రాత్రి 7 గం॥ నుండి | కుమారి సుచిత్ర (సినీనటి ప్రేమకావ్యం) కుమారి భవాని మరియు మాస్టర్ సుధీర్‌లచే కూచిపూడి, జానపద నృత్య ప్రదర్శన | దేవస్థానము |
| 8.10.89 ఆదివారము | రాత్రి 7 గం॥ నుండి | కర్ణాటక సంగీతములో గొప్ప పేరుగాంచిన గాయకీమణులు (మద్రాసు) రాధ, జయలక్ష్మి గాత్రయుగళం | దేవస్థానము |
| 9.10.89 సోమవారము | రాత్రి 7 గం॥ నుండి | ప్రసిద్ధ కూచిపూడి నృత్య విద్వాంసులు ప్రపంచ విఖ్యాతిగాంచిన కళాకారులు పద్మశ్రీ వేదాంతం సత్యనారాయణశర్మ బృందం వారిచే కూచిపూడి నృత్యనాటిక ఉషాపరిణయం | శ్రీ ఆనం గోపాలకృష్ణారెడ్డిగారు మద్రాసు |
| 10.10.89 మంగళవారం | రాత్రి 7 గం॥ నుండి | బాలగంధర్వ, సాటిలేని కర్ణాటకసంగీత యువచక్రవర్తి, చిన్నతనములోనే ప్రపంచ పర్యటనలుగావించి తన సంగీతములో ఓలలాడించిన శ్రీ యు శ్రీనివాస్ వారి బృందముచే (మద్రాసు) "మాండలిన్ సంగీతకచేరి" | శ్రీ ఆక్కా కోదండరామిరెడ్డి "పద్మాలయ" నెల్లూరు |

**12-10-89 తేది గురువారం, మధ్యాహ్నము 12 గంటలకు దేవస్థానం వారిచే అన్నదానం**

విద్యుత్ అలంకారం : శ్రీ వాసిరెడ్డి వెంకటేశ్వరరావు అండ్ పార్టీ, కాపువీధి, నెల్లూరు  పుష్పాలంకరణ : శ్రీ నదనం పట్టయ్య, పత్తేఖాన్‌పేట, నెల్లూరు
మంగళవాద్యం : శ్రీ కె. రమణయ్య అండ్ పార్టీ  అలంకార సమర్పణ : శ్రీ యం. క్రిష్ణమూర్తి అండ్ సన్స్ దర్గామిట్ట, నెల్లూరు.

... భవదీయులు ...

**కోడూరు, వెంకటరాఘవరెడ్డి, ఛైర్మన్, పనుపులేటి మాధవయ్య, బాలారవ్ నరేంద్రప్రసాద్, ఉగ్గుమూడి వసుంధరమ్మ**
**వీటుకూరు భాగ్యలక్ష్మి, ట్రస్టుబోర్డు సభ్యులు**

విజ్ఞప్తి : దేవాలయమునకు విచ్చేయు భక్తులు క్రమశిక్షణతో నడుచుకొనవలయును. కానుకలు చెల్లించువారు ఆఫీసులో చెల్లించి అచ్చు రశీదు పొందవలయును.

గమనిక : దేవస్థానము వారిచే గ్రామోత్సవ సమయములో శ్రీ సాంబశివరావు అండ్ పార్టీ, తెనాలి వారిచే ప్రత్యేక బాణాసంచా నిర్వహించబడును.

విష్ణుప్రియలో పొదుపు చేయండి ।

విరివిగా వడ్డీని పొందండి ॥



# శ్రీ విష్ణుప్రియ ఫైనాన్షియర్స్

రిజిస్టర్డ్ నం. 4055

స్టోన్ హౌస్ పేట-నెల్లూరు-524 002    ఫోన్ : 7152.

'విష్ణుప్రియ' సంస్థ 1986 నవంబరు 27వ తేదిన ప్రారంభించబడి అనుభవజ్ఞులైన వ్యాపార ప్రముఖులచే నడుపబడుచు, ఫైనాన్సు రంగములోను, డిపాజిట్ లు సేకరించుటలోను చిటీ గ్రూపులు ప్రారంభించుటలోను గణనీయమైన అభివృద్ధిని సాధించినది.

## విజయదశమి శుభ సందర్భమున

అనేక నూతన చీటి గ్రూపులను ప్రారంభిస్తున్నాము. ఈ చీటీలలో చేరినవారికి ఉచిత బహుమతి కలదు.

ఈ అవకాశమును సద్వినియోగము చేసుకోవలసిందిగా కోరుచున్నాము.

మా విష్ణుప్రియ సంస్థ బహుళ జనాదరణ పొందిన అనేక చీటీగ్రూపులను సమర్థవంతంగా నిర్వహించి ప్రత్యేక స్థానం పొందినది.

మా అభివృద్ధికి కారకులైన ఖాతాదారులకు, శ్రేయోభిలాషులకు, డిపాజిట్ దార్లకు మా హృదయపూర్వక విజయదశమి శుభాకాంక్షలు.

## విశ్వాసానికి, భద్రతకు మారుపేరు 'విష్ణుప్రియ'



# శుభారంభం

1 అక్టోబర్ 1989 తేది పగలు 11-30 గంటలకు (పూజ 9-30-11-30 గంటల మధ్య)

నెల్లూరు. నవాబుపేట, నవలాకులతోటలోని లాల్ బహదూర్ శాస్త్రి నగర్ నందు మా

# శ్రీ వాసవి కోల్డ్ స్టోరేజ్ (ప్రై) లిమిటెడ్

Regd. Office : 5/115 Stone house pet, Nellore-2  Phones : 4625, 6625  Plant : 3809

శుభారంభం జరుగును.

నెల్లూరుజిల్లా, నర్సింహులుకొండ, వేదగిరి ఆశ్రమ అధిపతి

## పూజ్యులు శ్రీశ్రీశ్రీ స్వామి మహేశానంద

వారి రాకచే మా ప్లాంట్, ఆవరణం పునీతమవుతుంది.

ఈ శుభకార్యానికి మీరు తప్పక విచ్చేసి శుభాశీస్సులనందజేయ ప్రార్థన.

వ్యాపారస్తులు ఈ అధునాతన శీతల గిడ్డంగిని ఉపయోగించుకొని లాభపడవల్సిందిగా మనవి.

భవదీయులు

మేనేజింగ్ డైరెక్టర్ మరియు బోర్డ్ ఆఫ్ డైరెక్టర్లు